మార్పు కోసం...

# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

ప్రచురణ : హైదరాబాద్, ఖమ్మం, అమరావతి, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి/ చీఫ్ ఎడిటర్ : జి. శ్రీధర్ /సంపుటి :5 సంచిక 255 15 శుక్రవారం, మార్చి 2024 పేజీలు: 4/వెల రూ5/-



విలేకరులు కావలెను

హైదరాబాద్, అమరావతి కేంద్రాలుగా నడుపబడుతున్న

మరో ఉదయం

(అక్రిడేషన్ కలిగి ఉన్న)
తెలుగు దినపత్రికకు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ లలోని అన్ని జిల్లాలకు ఇన్చార్జులు, నియోజకవర్గం మండలాలకు విలేకరులు కావలెను

మరిన్ని వివరాలకు సంప్రదించండి

సెల్:9154842842


# నేడు హైదరాబాద్‌లో ప్రధాని మోదీ రోడ్ షో

హైదరాబాద్:మరో ఉదయం

ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం హైదరాబాద్‌లో రోడ్ షో నిర్వహించనున్నారు. ఆ తర్వాత 16, 18 తేదీల్లో ఆయన లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ తరపున ప్రచారం చేపడుతారు. శుక్రవారం సాయంత్రం మిర్జాలగూడ నుంచి మల్కాజ్‌గిరి వరకు రోడ్ షో నిర్వహించనున్నట్లు తెలంగాణ బీజేపీ వర్గాలు తెలిపాయి. మార్చి 16వ తేదీన నాగర్‌కర్నూల్‌లో జరగనున్న పబ్లిక్ మీటింగ్‌లో ఆయన ప్రసంగిస్తారు. మార్చి 18వ తేదీన జగిత్యాలలో జరగనున్న మీటింగ్‌లో ఆయన పాల్గొంటారు.







# రాష్ట్రపతి ముర్మునకు చేరిన జమిలి వివరాలు

- 190 రోజుల పాటు వివిధ వర్గాల నుంచి అభిప్రాయ సేకరణ
- రాష్ట్రపతిని కలిసి నేవదిక అందించిన రామ్‌నాథ్ కోవింద్

## 18,629 పేజీల నివేదిక అందచేసిన కోవింద్

న్యూఢిల్లీ,మార్చి14(మరో ఉదయం):

సమిలి ఎన్నికలపై అధ్యయనం జరిపిన కోవింద్ కమిటీ తన నివేదికను రాష్ట్రపతి ద్ంరౌపది ముర్ముకు అందచేసింది. ఒకే దేశం.. ఒకే ఎన్నికలు పేరిట దేశంలో అన్నిరకాల ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలనే ప్రతిపాదనపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పాటైన ఉన్నతస్థాయి కమిటీ అధ్యయనం జరిపింది. ఈ నివేదికను గురువారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు సమర్పించింది. గురువారం ఉదయం కోవింద్ సహా కమిటీ సభ్యులు రాష్ట్రపతి భవన్‌కు వెళ్లారు. జమిలి ఎన్నికలపై 18,629 పేజీల నివేదికను ప్రథమ పౌరురాలికి అందజేశారు. దాదాపు 190 రోజుల పాటు ఈ అంశంపై కమిటీ అధ్యయనం జరిపింది. పలు రంగాల నిపుణులతో విస్తృత సమావేశాలు నిర్వహించింది. ప్రజల నుంచి కూడా సలహాలు, సూచనలు స్వీకరించింది. అనంతరం నివేదికను రూపొందించింది. లోక్‌సభ, శాసనసభ, స్థానిక సంస్థల ఎన్నికలు ఏకకాలంలో నిర్వహించాలంటే రాజ్యాంగంలో కనీసం ఐదు ఆర్టికల్స్‌ను సవరించాలని కమిటీ తమ నివేదికలో సూచించినట్లు తెలుస్తోంది. మూడుస్థాయిల ఎన్నికలకు ఉమ్మడిగా ఓటర్ల జాబితా ఉండాలని అందులో పేర్కొన్నట్లు సమాచారం. ఏకకాల ఎన్నికల నిర్వహణపై గత కొన్నేళ్లు గా బలంగా ప్రచారం చేస్తున్న మోదీ సర్కారు.. 2023 సెప్టెంబరులో దీనిపై కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ ఛైర్మన్‌గా మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను నియమించింది. కేంద్ర మంత్రి అమిత్‌షా, లోక్‌సభలో విపక్షనేత అధిర్ రంజన్ చౌదరి, గులాం నబీ ఆజాద్, 15వ ఆర్థిక సంఘం మాజీ ఛైర్మన్ ఎన్‌కే సింగ్, లోక్‌సభ మాజీ సెక్రెటరీ జనరల్ సుభాష్ కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారీలను కమిటీలో సభ్యులుగా చేర్చింది.ప్రత్యేక ఆహ్వానితుడిగా కేంద్రమంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్, కమిటీ సెక్రెటరీగా కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి నితిన్ చంద్రలకు బాధ్యతలు అప్పగించింది. 'ఒకే దేశం...ఒకే ఎన్నిక' అంశంపై లా కమిషన్ కూడా తమ నివేదికను దాదాపు సిద్ధం చేసినట్లు తెలిసింది. జమిలి ఎన్నికల కోసం రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఒక అధ్యాయాన్ని చేర్చాలని లా కమిషన్ సూచించే అవకాశం ఉందని సమాచారం. 2029 నాటికి ఏకకాల ఎన్నికల నిర్వహణ వీలయ్యేలా చేసేందుకు అవసరమైన మార్గసూచీని లా కమిషన్ ప్రభుత్వానికి అందజేయవచ్చని తెలుస్తోంది.దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యా సాధ్యాలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ అధ్యాయనం పూర్తయ్యింది. దేశంలో ఏకకాలంలో లోక్‌సభ, అసెంబ్లీ, మున్సిపాల్టీ, పంచాయతీ ఎన్నికల నిర్వహణకు గల సాధ్యాసాధ్యాల పరిశీలనకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటైన విషయం తెలిసిందే. ఈ కమిటీ ఒకే దేశం-ఒకే ఎన్నిక నినాదంతో జమిలి ఎన్నికల నిర్వహణ మనదేశంలో ఎంతవరకు సాధ్యం, ఇతర అంశాలపై వివిధ వర్గాల నుంచి సమాచారం, అభిప్రాయాలు సేకరించింది.

# నేటినుంచి టిజి అమలు

## మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

హనుమకొండ,మార్చి14(మరో ఉదయం):



టీజీ పదంలో తెలంగాణ ఆత్మగౌరవం ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ రవాణా సంస్థలో ఇక టిఎస్ బదులు టిజి అని రానుందన్నారు. హనుమకొండ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యమ సమయంలో వాహనాల నెంబర్ ప్లేట్ పై ఏపీ బదులుగా టీజీ గా మార్చుకున్నాం. జూన్ 2 రాష్ట్రం విడిపోయే సమయంలో టీజీ అని గెజిట్ ఇస్తే గత ప్రభుత్వం టీఎస్ గా మార్చిందన్నారు పొన్నం. శుక్రవారం నుంచి ప్రతి బండి టీజీ అని రిజిస్ట్రేషన్ అవుతుందని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. మరోవైపు ప్రమాదాలు జరగకుండా హెవీ వెహికల్స్ డ్రైవర్లకు మరోసారి ఫిట్ నెస్ టెస్టులు చేస్తామన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. ఆర్టీసీ పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు పొన్నం. ఎలాంటి భారం లేకుండా ఆర్టీసీ నడుస్తోందన్నారు. టీఎస్ ఆర్టీసిని బలోపేతం చేసి..త్వరలో ఉద్యోగ నియామకాలు చేపడతున్నామన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్.

# దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి

## మోడీ వల్లనే ఇది సాధ్యం అయ్యింది

## బీజేపీ మల్కాజిగిరి అభ్యర్థి ఈటల రాజేందర్

హైదరాబాద్,మార్చి14(మరో ఉదయం):

దేశాన్ని అన్ని రంగాల్లో మోదీ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని, ప్రపంచ దేశాలన్నీ మోదీకి రెడ్ కార్పెట్ వేసి స్వాగతం పలుకుతున్నాయని బీజేపీ మల్కాజిగిరి అభ్యర్థి, మాజీ మంత్రి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. దేశానికి మోడీ పాలనే శరణ్యమని అన్నారు. ప్రపంచ దేశాలు కూడా మోడీ నాయకత్వంపై నమ్మకంతో ఉన్నాయని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మన్సూరాబాద్- బండ్లగూడ రోడ్డులోని మహవీర్ హరిణ వనస్థలి పార్కులో మార్నింగ్ వాకర్స్‌తో సమావేశం నిర్వహించారు. త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో తనకు మద్దతుగా నిలవాలని వాకర్స్‌ను కోరారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ.. మరోసారి మోదీ ప్రభుత్వమే రావాలని దేశమంతా కోరుకుంటుందని, రాష్ట్రంలోనూ మెజారిటీ సీట్లు బీజేపీయే గెలుచుకోబోతుందన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి సురేందర్‌నాథ్‌యాదవ్, వెంకటేశ్వం ´రెడ్డి పాల్గొన్నారు. ఎల్‌బీనగర్ నియోజకవర్గ బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఎల్‌బీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన ఈటల రాజేందర్ మాట్లాడుతూ డిజిటల్ విప్లవాన్ని ప్రతి సామాన్యుడికి అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత మోదీదేనన్నారు. మూడో సారి ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా ప్రజలు తమ ఓటు హక్కుతో ఆశీర్వదించాలన్నారు. పార్టీ అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, క్లళెం రవీందర్‌రెడ్డి, వనిపల్లి శ్రీనివా?సరెడ్డి, గోలి మధుసూదన్‌రెడ్డి, కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, నర్సింహగుప్తా, ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి, పవన్ కుమార్, నవజీనవ్‌రెడ్డి,



వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

# రుణాలు ఇవ్వడం బ్యాంకర్లు సామాజిక బాధ్యతగా గుర్తించాలి

హైదరాబాద్ : మరో ఉదయం



రుణాలు ఇవ్వడం బ్యాంకర్లు సామాజిక బాధ్యతగా గుర్తించాలి. వ్యవసాయం, హౌసింగ్, విద్యా రుణాలకు బ్యాంకర్లు ప్రాధాన్యతగా తీసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క(%ణవజూబ్ఎ జవీ దీష్ట్రఖ్ఱ%) అన్నారు. హైదరాబాద్ బేగంపేటలోని ఓ ప్రైవేటు హొటల్లో నిర్వహించిన స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ..రైతులు, నిరుద్యోగులకు రుణాల ఇచ్చే విషయంలో బ్యాంకర్లు ఆస్తులను తప్పనిసరిగా తాకట్టు పెట్టుకోవడం సరైంది కాదన్నారు. వ్యాపారంలో విఫలమైన ఈము రైతులకు రుణాల చెల్లింపులో వన్ టైం సెటిల్మెంట్ చేయాలన్నారు. స్వయం సహాయక సంఘాలకు అధిక రుణాలు ఇవ్వాలని సూచించారు.రానున్న ఐదు సంవత్సరాల్లో డ్వాక్రా సంఘాల మహిళలకు లక్ష కోట్ల రుణాలు ఇస్తామని చెప్పారు. మహిళలకు ఇచ్చే వడ్డీ లేని రుణాల డబ్బులను బ్యాంకర్లకు ప్రభుత్వమే చెల్లిస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ ధనిక రాష్ట్రం. బ్యాంకర్లు వ్యాపారాలను ప్రోత్సహించండి. రాష్ట్రంలో అన్ని రకాల వనరులు అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.

# విపక్షాల వాదనల్లో అర్థం లేదు



- సిఎఎను వెనక్కి తీసుకునే ప్రసక్తి లేదు
- ఇది ఎవరికీ వ్యతిరేకం కాదన్న హోంమంత్రి
- 370 ఆర్టికల్ రద్దు సమయంలోనూ ఇలాగే చేశారి విమర్శలు

న్యూఢిల్లీ,మార్చి14(మరో ఉదయం):

సీఏఏను ఎప్పటికీ వెనక్కి తీసుకోబోమని హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. రాజ్యాంగం ప్రకారం ఏ దేశ ముస్లింలైనా భారతీయ పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల వేళ కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)పై ప్రతిపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రతిపక్ష కాంగ్రెస్ సహా తృణమూల్, సీపీఐ, ఆప్, సమాజ్‌వాదీ, డీఎంకే తదితర పార్టీలు ఈ చట్టాన్ని ఇప్పటికే వ్యతిరేకించాయి. తమ రాష్ట్రాల్లో ఈ చట్టాన్ని అమలు చేయబోమని స్పష్టం చేస్తున్నాయి. ఈ చట్టాన్ని కేంద్రం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్లు కూడా వెల్లువెత్తున్నాయి. పలువురు ఈ చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో సీఏఏ అంశంపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. సీఏఏను ఎప్పటికీ వెనక్కి తీసుకోబోమని హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. రాజ్యాంగం ప్రకారం ఏ దేశ ముస్లింలైనా భారతీయ పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అయితే, ఇప్పుడు తీసుకొచ్చిన చట్టం మాత్రం విభజన కారణంగా పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ దేశాల్లో మతపరమైన హింసను ఎదుర్కొంటూ భారతదేశానికి రావాలని నిర్ణయించుకున్న ముస్లిమేతర మైనారిటీల కోసం ఉద్దేశించినదని షా వెల్లడించారు. ఇదే సందర్భంలో విపక్షాలపై అమిత్ షా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రతిపక్షాలకు ఏ పనీ లేదని అన్నారు. సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్‌ను కూడా స్వార్థ రాజకీయాల కోసం చేసినట్లు వారు విమర్శిస్తుంటారని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చర్యలు తీసుకోకూడదా..? అని షా ప్రశ్నించారు. ఆర్టికల్ 370 రద్దును కూడా రాజకీయ లబ్ధి కోసం చేసినట్లు ప్రతిపక్షాలు పేర్కొన్నాయని అమిత్ షా మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే చట్టాన్ని ఉపసంహరిస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని అన్నారు. వారు ఎన్నటికీ అధికారంలోకి రాలేరని, మోదీ సర్కారు తీసుకొచ్చిన ఈ చట్టాన్ని రద్దు చేయడం అసాధ్యమని షా పేర్కొన్నారు. భారత పౌరసత్వం కోసం అందరికీ తలుపులు తెరిచే ఉన్నాయని ఈ సందర్భంగా అమిత్ షా పేర్కొన్నారు. సీఏఏ రాజ్యాంగ విరుద్ధమని విపక్షాలు చేస్తున్న వాదనలో వాస్తవం లేదన్నారు. అది ఆర్టికల్ 14కు ఎలాంటి భంగం కలిగించదని వెల్లడించారు. ఈ చట్టంపై దేశవ్యాప్తంగా అవగాహన కల్పిస్తామని తెలిపారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొన్నది. నాలుగేండ్ల కిందట ఆమోదం పొందిన వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం-2019 (సీఏఏ)ను తాజాగా అమల్లోకి తీసుకొచ్చింది. ఈ మేరకు సోమవారం సాయంత్రం నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే అర్హులైన వారు భారత పౌరసత్వం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు వీలుగా ఓ పోర్టల్‌ను కూడా ప్రారంభించారు. వెబ్ పోర్టల్‌ను కేంద్ర హోంమంత్రిత్వ శాఖ మంగళవారం అందుబాటులోకి తెచ్చింది.

మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

# సంపాదకీయం

## రైతులను ఆదుకోలేని బీమా పథకాలు

ఎన్నికల్లో హామీలు ఇవ్వడం..గెలిచిన తరవాత నాలుక మడతేయడం నాయకులకు అలవాటుగా మారింది. రైతుల ఆదాయం రెండింతలు చేస్తామన్న మోడీ హామీ పదేళ్లయినా నెరవేరలేదు. నిజానికి దేశంలో పుష్కలంగా నీటివనరులు, సారవంతమైన భూములు ఉన్నా వాటిని సద్వినియోగం చేసుకునే ఇంజనీరింగ్ నైణ్యాలను పాలకులు ప్రదర్శించడం లేదు. నదీజలాలు సముద్రం పాలుకాకుండా...ఏటా వరదలతో అతలాకుతలం కాకుండా...ఆనకట్టలు కట్టాలన్న స్పృహలేకుండా పోతోంది. డబ్బుల కక్కుర్తితో కట్టిన కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులు పనికారాకుండా పోతున్నాయి. నదుల అనుసంధానం అన్న మాటే మోడీ ఎత్తడం లేదు. దేశంలో అన్నిరకాల పంటలకు అనువైన నేలలు ఉన్నా, సమగ్ర పంటల విధానం రావడం లేదు. దీంతో రైతులకు పంటలను పండించడం ఎంత కష్టంగా మారిందో..అమ్ముకోవడం అంతకుమించిన భారంగా మారుతోంది. పంటల కొనుగోళ్లు,బీమాల విషయంలో ప్రభుత్వాలు స్పష్టమైన జాతీయ విధానాల ను అవలంబించడం లేదు. దీంతో పంటలు చేతికి వచ్చినప్పుడు ధరలు లేక పోవడం..పంటలు నష్టపోయి నప్పుడు బీమా సొమ్ము అందక పోవడం షరామామూలుగా మారింది. ప్రధానంగా వాణిజ్యపంటల విషయంలో రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారు. దీనిని సవాల్‌గా తీసుకుని రైతులకు అండగా నిలవాల్సిన పాలకులు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నారు. ఇప్పటికీ దేశవ్యాప్తంగా సరైన బీమా విధానం లేదు. ఉన్నా రైతులకు అవగాహన లేదు. దీనిని జాతీయ విధానంగా తీసుకుని రవాల్సిన అవసరం ఉంది. ప్రధానంగా పంటలు నష్టపోతున్నరైతులకు సరైన బీమా సౌకర్యం అందడం లేదు. గ్రామాల వారీగా కాకుండా పంట వారీగా బీమా సౌకర్యం రావాల్సి ఉంది. వ్యవసాయం చుక్కాని లేని నావలా తయారవగా వాణిజ్య పంటల సాగు జూదాన్ని తలదన్నింది. మునుపటి ఏడాది మిర్చికి కాస్త రేటు పడటంతో ఖరీఫ్‌లో రైతులు అటు మళ్లారు. రికార్డు స్థాయిలో ఎపిలో లక్షల ఎకరాల్లో సాగు చేశారు. ఎకరానికి రూ.లక్ష పెట్టుబడి అయింది. కౌలు రైతులకైతే లక్షన్నర. పెట్టుబడులు పూర్తిగా నష్టపోయిన రైతులు న్యాయమైన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. గతంలో మిర్చికి తామర తెగులు పలు రాష్ట్రాల్లో వ్యాపించినందున జాతీయ విపత్తుగా ప్రకటించి సాయం చేయాల్సిన కేంద్రం చేతు లెత్తేసింది. రాష్ట్రం కేంద్రాన్ని నిలదీయకుండా లేఖలతో సరిపెట్టింది. వీరిద్దరి మధ్య రైతులు సమిధలవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వమైనా మిర్చి రైతులను ఆదుకుందా అంటే అదీ లేదు. అధ్యయన కమిటీల పేరుతో కాలక్షేపం చేసింది. అలాగే గతంలో వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు స్వల్ప విస్తీర్ణానికి పదో పరకో ఇచ్చి చేతులు దులిపేసుకుంది. ఎంత మందికి ఎంత మొత్తంలో ఎప్పటికి ఇన్సూరెన్స్ వస్తుందో పెద్ద పజిల్‌గామారింది. ఒక వైపు అంతుబట్టని తెగుళ్లు, వైరస్‌లు ఇంకో వైపు నకిలీ, కల్తీ విత్తనాల కారణంగా విపరీతంగా నష్ట పోతున్నారు. వీటిని తట్టుకోలేని రైతులు ఉసురు తీసుకుంటున్నారు. ఇలాంటి సందర్భాల్లో ఆదుకోవడానికి సమగ్ర పంటల బీమా ఉండాల్సిందే. రైతులు ఏ రకంగా పంటలు నష్టపోయినా అండగా ఉండేలా బీమా సౌకర్యం రావాల్సి ఉంది.పట్టెడన్నం పెట్టే రైతులు తమకు చిన్నబాధ వచ్చినా తట్టుకోలేని దైన్య స్థితిలో ఉన్నారు. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో పత్తి,మిర్చి పంటలతో పాటు,పసుసు రైతులు కూడా తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రధానంగా మిర్చి రైతులు తెగుళ్ల కారణంగా లక్షలాది రూపాయాల నష్టాన్ని మూటగట్టుకున్నారు. ఈ రెండు రాష్ట్రాల్లో సాగయ్యే రెండు ప్రధాన వాణిజ్య పంటలు మిరప, పత్తి రైతాంగం ఆసాంతం పెట్టిన పెట్టుబడులు కోల్పోయి ప్రభుత్వ పరిహారం కోసం ఎదురు చూస్తున్నారు. మిర్చికి ఇటీవల రికార్డు ధరలు పెరిగాయి. కానీ ధరలు పలికిన సమయానికి మిర్చి బాగా దెబ్బతింటోంది. ఎపిలో ఎప్పటి నష్టాలకు అప్పుడే పరిహారం అంటున్న సర్కారు మిర్చి, పత్తి విషయంలో నాన్చుడు దారి పట్టి రైతులను క్షోభకు గురి చేస్తోంది. తామర తెగులు సోకి మిర్చి, నకిలీ విత్తనాల వలన పత్తికి నష్టం వాటిల్లగా, ఈ నష్టాలకు ప్రభుత్వ పూచీ ఏమిటో ఇప్పటికైతే స్పష్టత లేదు. వివిధ కారణాలతో పంట నష్ట పోయిన రైతులకు తక్షణం పరిహారం అందించి ఆసరా కల్పించాల్సిన సర్కారే సాకులు చెప్పి పరిహాసం ఆడటం అమానవీయం. పరిహారంపై రైతులకు కనీసం భరోసా సైతం కల్పించకపోవడం అన్యాయం. ప్రభుత్వ తీరుపై ఆగ్రహించిన మిర్చి, పత్తి రైతులు రోడ్డెక్కుతున్నారు. పత్తి రైతుల గోడు చెప్పనలవి కాదు. నకిలీ, కల్తీ, నాసిరకం విత్తనాల వలన పంట నష్టపో యిన రైతులకు కంపెనీల నుండి పరిహారం ఇప్పించేందుకు 2011లో ప్రభుత్వం ఇచ్చిన జీవో పైనా ఇలాగే కంపెనీలు కోర్టుకెళ్లాయి. ఇక్కడా ప్రభుత్వ స్పందన లేదు. దాంతో ప్రభుత్వం కంపెనీలకు అనుకూలంగా ఉందనే భావన కలుగుతోంది. గతంలోనూ నకిలీ మిర్చి నారు, మిర్చి విత్తనాలతో రైతులు నష్టపోయారు. ఇంతా జరుగుతున్నా ఆర్‌బికెలు, గ్రామ సచివాలయాలు, ఇంటెలిజెన్స్, పోలీస్, వ్యవసాయ శాఖలు ఏం చేస్తున్నాయో తెలీదు. నాణ్యమైన వ్యవసాయ ఉత్పాదకాలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ఆ దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు చేపట్టాలి. నష్టపోయిన మిర్చి, పత్తి రైతులను సత్వరం ఆదుకోవాలి. వారికి జాతీయస్థాయిలో పంటల బీమాను తీసుకుని రావాలి. అప్పుడే వారికి న్యాయం జరుగుతుంది. ఈ వైపుగా ఆలోచనలు చేసి సమగ్ర పంటల బీమా అమల్లోకి తీసుకుని రావాల్సి ఉంది. అలాగే నకిలీ విత్తనాలు అంటగట్టే వ్యాపారులపై కఠిన చర్యలకు అవకాశం ఉండాలి.

## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ రావు మృతి

### నివాళి అర్పించిన సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

**హైదరాబాద్,మార్చి14(మరో ఉదయం):**

ఉమ్మడి వరంగల్ జిల్లా చెన్నూరు మాజీ శాసనసభ్యులు, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ మాజీ చైర్మన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు మృతి చెందారు. ఆయన భౌతిక కాయానికి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని యశోద దవాఖానలో ఉన్న పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. గత కొన్నాళ్లుగా మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న ఆయన బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఆయన అంత్యక్రియలు మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం వడ్డే కొత్తపల్లిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే, ఎండోక్రైనాలజిస్ట్‌గా అంతర్జాతీయ గుర్తింపు పొందిన డాక్టర్ నెమురుగొమ్ముల సుధాకర్‌రావు స్వస్థలం మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలోని వడ్డేకొత్తపల్లి. 1974 లో ఎంబీబీఎస్ పూర్తిచేసిన ఆయన 1984లో డీఎం పట్టా అందుకున్నారు. ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఉద్యోగం ప్రారంభించి, గాంధీ మెడికల్ కాలేజీలో ఎండోక్రైనాలజీ విభాగం అధిపతిగా 1999లో రిటైర్ అయ్యారు. ఆ తర్వాత పలు ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో వివిధ హోదాల్లో కొనసాగి వేల మంది విద్యార్థులను తీర్చిదిద్దారు. జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని 8 పరిశోధన పత్రాలను ప్రచురించారు. జాతీయ, అంతర్జాతీయ వైద్యుల సొసైటీల్లో సభ్యుడిగా ఉన్న ఆయనకు 2014లో ఎండోక్రైనాలజీ విభాగంలో లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు, 2016లో డయాబెటిక్ విభాగంలో లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డులు వరించాయి.సుధాకర్‌రావు తండ్రి యతిరాజారావు ఉమ్మడి ఏపీలో ఏడుసార్లు ఎమ్మెల్యేగా పని చేశారు. యతిరాజారావు మంత్రిగా కూడా పనిచేశారు. 1999 నుంచి 2003 వరకు ఎమ్మెల్యేగా ఉన్న సుధాకర్ రావు అంచనాల కమిటీ సభ్యుడిగా, ఏపీ టూరిజం బోర్డు డైరెక్టర్‌గా వ్యవహరించారు. గత ఆగస్టు 14న ఆయనను ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్‌గా నాటి సీఎం కేసీఆర్ నియమించారు.





## నేడు ప్రభుత్వ ఇఫ్తార్ విందు

### ఎల్‌బి స్టేడియంలో భారీగా ఏర్పాట్లు

**హైదరాబాద్,మార్చి14(మరో ఉదయం):**

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఈ నెల 15న తొలి శుక్రవారం నాడు నగరంలోని ఎల్బీ స్టేడియంలో ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం ఇఫ్తార్ విందు ఇవ్వనుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారు. నిర్వహణ ఏర్పాట్లను బుధవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఇఫ్తార్ విందులో రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులంతా పాల్గొంటారని షబ్బీర్ అలీ తెలిపారు. ఆహ్వానితులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులకు ఆదేశించారు. స్టేడియంలో నమాజ్ చేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ఇఫ్తార్‌లో పాల్గొనే ప్రతి ఒక్కరికి భోజన సదుపాయాలు అందుబాటులో ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీరు, మొబైల్ మరుగుదొడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, సీఎం కార్యదర్శి షానవాజ్ ఖాసీం, ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్, సమాచార పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంతరావు, నగర అదనపు పోలీసు కమిషనర్ విక్రమ్‌సింగ్ మాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏక్షణంలోనైనా ఎన్నికల షెడ్యూల్

### కసరత్తు చేస్తున్న కేంద్ర ఎన్నికల సంఘం

**న్యూఢిల్లీ,మార్చి14(మరో ఉదయం):**

లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలకు సమయం ఆసన్నమైంది. భారత ఎన్నికల సంఘం ఒకటి రెండు రోజుల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల నోటిఫికేషన్ వివరాలు ప్రకటించే అవకాశం ఉందంటూ జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. నేడో, రేపో షెడ్యూల్ ప్రకటించవచ్చని పేర్కొంటున్నాయి. ప్రకటన తేదీల్లో మార్పు ఏమైనా ఉన్నా ఈ వారంలో షెడ్యూల్

విడుదల కావడం ఖాయమంటూ రిపోర్టులు పేర్కొంటున్నాయి. కాగా లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌తో పాటు ఆంధ్రప్రదేశ్, పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కూడా వెలువడనుంది. జమ్మూకాశ్మీర్‌లో ఎన్నికల సన్నద్ధతపై ఎన్నికల సంఘం బృందం పరిశీలన అనంతరం నోటిఫికేషన్ వెలువడాల్సి ఉందని, అయితే ఎన్నికల సంఘం బుధవారం జమ్మూకాశ్మీర్‌లో పర్యటించడంతో ఇక నోటిఫికేషన్ వెలువడడమే తరువాయి అని జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. కాగా సెప్టెంబర్ 30, 2024లోగా జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించి, రాష్ట్ర హోదాను వీలైనంత త్వరగా పునరుద్ధరించాలంటూ సుప్రీంకోర్టు గతేడాది కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ఈ నేపథ్యంలో అక్కడి పరిస్థితులను పరిశీలించేందుకు ఎన్నికల సంఘం బృందం బుధవారం అక్కడ పర్యటించింది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. భద్రతా పరిస్థితిని సమీక్షించిన అనంతరం జమ్మూ కాశ్మీర్‌లో లోక్‌సభ ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలా? లేక వేర్వేరుగా నిర్వహించాలా? అనే దానిపై ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు.

## అశ్లీల కంటెంట్ వ్యాప్తి

### 18 ఓటిటి ప్లాట్‌ఫామ్‌లపై

### కేంద్రం నిషేధం

**న్యూఢిల్లీ,మార్చి14(మరో ఉదయం):**

కేంద్ర ప్రభుత్వం 18 ఓటిటి ప్లాట్‌ఫామ్స్‌పై నిషేధం విధించింది. అశ్లీల కంటెంట్‌ని ఎక్కువగా ప్రమోట్ చేస్తున్నందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు స్పష్టం చేసింది. ఓటీటీ ప్లాట్‌ఫామ్స్‌కి చెందిన 19 వెబ్‌సైట్‌లు, 10 యాప్స్, 57 సోషల్ మీడియా హ్యాండిల్స్‌ని బ్లాక్ చేస్తున్నట్టు వెల్లడించింది. దేశవ్యాప్తంగా ఈ నిషేధం వర్తిస్తుందని తేల్చి చెప్పింది. చాలా రోజులుగా కేంద్ర ప్రభుత్వం ఈ ఎ÷-లాట్‌ఫామ్స్‌కి హెచ్చరికలు జారీ చేసింది. అశ్లీల కంటెంట్‌ని తొలగించాలని ఆదేశించింది. అయినా స్పందించకపోవడం వల్ల ఇప్పుడు వేటు వేసింది. కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ మార్చి 12వ తేదీనే ఈ వేటు వేయాలని ఆదేశాలు జారీ చేసినట్టు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. 10 యాప్స్‌ని వెంటనే బ్లాక్ చేయాలని తేల్చి చెప్పారు. ఇందులో గూగుల్ ప్లే స్టోర్‌లో 7 యాప్స్, యాప్‌స్టోర్‌లో మూడు యాప్స్ ఉన్నాయి. ఎనొనీసపజీబితినీని ÷ు।ఇఠనిన్గీ÷నీణా ంఇబి, 2000లోని నిబంధనల ప్రకారమే ఈ నిర్ణయం తీసుకున్నట్టు కేంద్రం వెల్లడించింది. సంబంధింత శాఖ అధికారులతో పాటు మహిళా హక్కుల నిపుణులను సంప్రదించిన తరవాతే ఈ నిషేధం విధించింది.

## టమాట ధరలతో రైతుల విలవిల

### దిగుమతులతో తగ్గుతన్న ధరలు

**రంగారెడ్డి,మార్చి14(మరో ఉదయం):**

టమాటా ధరలు అమాంతం పడిపోవడంతో పంటపండించిన రైతులు నేలచూపులు చూస్తున్నారు. ఏటా వేసవి సీజన్‌లో ధరలు మండిపోగా ఇప్పుడు మాత్రం గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. పంట దిగుబడులుపెరగడంతో ధరలు అమాంతంగా పడిపోయాయి. రిటైల్ ధరలు కిలోకి 10 నుంచి 20 మధ్యన అమ్మాల్సి వస్తోంది. నెల రోజుల క్రితం వరకు కిలో రూ.30 రూ.50 వరకు ధర పలికిన టమాట తమ దిగుబడి చేతికి పంట వచ్చే సరికి రూ. ధరలు పెద్దగా పలకడం లేదు. దీంతో పెట్టుబడి, కూలీ,రవాణా చార్జీలు కూడా గిట్టుబాటుకాని దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. సాగుచేసిన రైతులకు పడిపోయిన ధరలు అప్పులే మిగులుస్తున్నాయి. . రోజురోజుకు పడిపోతున్న ధరలను చూసి రైతన్నలు దిగాలు పడుతున్నారు. పండించిన పంట గిట్టుబాటు లేక పెట్టుబడి అప్పులు తీర్చేదెలా.. అన్న అయోమయ పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. హైదరాబాద్ నగర శివారు జిల్లాలో సంప్రదాయ పంటలతో పాటు కూరగాయల సాగుకు రైతులు ఎక్కువగా మొగ్గుచూపుతున్నారు. జిల్లాలో ఉద్యానవన, కూరగాయల సాగు కలిపి వేలాది ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ప్రతి ఎకరానికి రూ. 40 నుంచి 50వేల వరకు పెట్టుబడులు పెట్టారు. ఈ టమాటను స్థానిక అవసరాలకు ఆయా పట్టణాలతో పాటు హైదరాబాద్ నగరంలోని బోయిన్‌పల్లి ఇతర కూరగాయ హోల్‌సేల్ మార్కెట్‌కు తరలించి విక్రయిస్తుంటారు. రాష్ట్రంలో ఏపీ, కర్ణాటక రాష్ట్రాల నుంచి టమాటా దిగుమతి పెరగడం రైతుల పాలిట శాపంగా మారింది. స్థానికంగా టమాట సాగు చేసినప్పుడు, ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి అయితే ధరలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. స్థానికంగా పంటల సాగు తక్కువగా ఉన్నప్పుడు హోల్‌సేల్‌గా దాదాపు కిలో రూ.50 ధర పలికేది. అయితే ప్రస్తుతం స్థానికంగా రైతులు టమాట సాగు ఎక్కువ చేయగా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక నుంచి దిగుమతులు పెరుగుతున్నాయి. దీంతో ధరలపై ప్రభావం చూపి నేలచూపులు చూస్తున్నాయి. కూరగాయల సాగును ప్రోత్సహిస్తామని చెబుతున్న ప్రభుత్వం గతంలో సబ్సిడీ విత్తనాలు, ఇతర సదుపాయాలకు కోత పెట్టింది. కనీసం స్థానిక కూరగాయల రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ఇతర రాష్ట్రాలనుంచి దిగుమతులపై ఆంక్షలు పెట్టి ఆదుకోవాలని కోరుతున్నారు.

## పాడిరైతులకు భారంగా పశుపోషణ

### ప్రోత్సాహక డబ్బులు అందక ఆందోళన

**నిజామాబాద్,మార్చి14(మరో ఉదయం):**

పెరుగుతున్న దాణాధరలతో పశుపోషణ పాడి రైతులకు మోయలేని భారంగా మారుతోంది.దీంతో పాడి రైతులు సైతం నష్టాల పాలవుతున్నారు. పెరుగుతున్న ధరలతో పశు పోషణ పాడి రైతులకు భారంగా మారుతోంది. వీరికి ఆర్థిక చేయూత అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక రాయితీలు, ప్రోత్సాహకాలు ప్రకటించినా, నిధులు సకాలంలో విడుదలకాక ప్రయోజనం లేకుండా పోతోంది. ప్రతీ లీటరుకు ఇవ్వాల్సిన రూ.4 ప్రోత్సాహకం సకాలంలో రైతులకు అందడం లేదు. ప్రభుత్వ, సహకార రంగంలోని పాల ఉత్పత్తిదారులకు కొంత గిట్టుబాటు కోసం ప్రతీ లీటరుకు రూ.4 ప్రో త్సాహకం అందించాలనే పథకం సక్రమంగా అమలు కావడం లేదు. ఇందుకు అవసరమైన నిధులను పశుసంవర్ధక శాఖకు కేటాయింపులు లేకపోవడంతో పాడి రైతులకు అందించాల్సిన ప్రోత్సాహకాలు పేరుకుపోతున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ విజయ డైయిరీ ఆధ్వ ర్యంలో జిల్లాలో పాల ఉత్పత్తిదారులకు ప్రోత్సాహం అందడం లేదు.ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పాల ఉత్పత్తిదారులకు ప్రభుత్వం అందించాల్సిన లీటర్‌కు రూ.4 ప్రోత్సహక బకాయిలు పెద్ద మొత్తంలో పేరుకపోతున్నాయి. కామారెడ్డి, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో 65 వేల మంది పాడి రైతులు ఉన్నారు. దీంతో పాడి రైతులు భారం మోయక అప్పుల పాలవుతున్నారు. పాల రైతులు రోజురోజుకు తగ్గుతున్నారు. దీంతో పాల దిగుబడి రోజు రోజుకు తగ్గుతుంది. దీంతో ప్రజలు ప్యాకెట్ పాలు కొనుకోవాల్సిన దుస్థితి నెలకొంది. జిల్లాలోని పాడి రైతుల నుంచి పాల సేకరణ పై డెయిరీల సహకార రంగంలోని ప్రభుత్వ రంగ విజయ డెయిరీపై పాడి రైతులు ప్రధానంగా ఆధారపడ్డారు. పాడి పశువుల ధరలతో పాటు పశుగ్రాసం సాగు వ్యయం, దాణ, పోషణ, వైద్యం ఖర్చులు ఇబ్బడి ముబ్బడిగా పెరిగి ఏ మాత్రం గిట్టుబాటుకాని పరిస్థితి నెల కొంది. వ్యవసాయంపై ఆధారపడిన రైతులు, కూలీలు కుటంబ పోషణకు అండ గా ఉంటుందని నమ్ముకున్న పాడి పోషణ కూడా గిట్టుబాటుకాక అన్నదాతలు అప్పుల పాలవుతున్నారు. అయితే పాడి రైతులకు ఆర్థిక చేయూతను అందించడానికి ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రత్యేకంగా రాయితీలు, ప్రోత్సాహకాలు ప్రవేశపెట్టినా, వాటికి నిధులు సకాలంలో విడుదలకాక పోవడంతో ప్రయోజనం లేకుండా పోతోంది. దీంతో చాలా మంది పాడి రైతులు పాడి పశువుల పోషణ భారం మోయలేక పశు వులను విక్రయించుకున్నారు. ఇతర పనులు చేయలేని కుటుంబాలు మాత్రమే పాడి పోషణ కొనసాగిస్తున్నాయి. పాడి రైతుల ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా పాల ఉత్పత్తిదారులకు చెల్లించాల్సిన లీటర్ రూ.4 ప్రోత్సాహకం సకాలంలో అందించాలని పాడి రైతులు కోరుతున్నారు.

## టెన్త్ పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు

**జనగామ,మార్చి14(మరో ఉదయం):**

పదో తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో జిల్లా విద్యాశాఖ అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. రెగ్యులర్ విద్యార్థుల కోసం, సప్లిమెంటరీ విద్యార్థులకు సెంటర్లు ఏర్పాటు చేశారు. పరీక్షల నిర్వహణకు ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ప్లయింగ్,స్కాడ్, డిపార్ట్‌మెంట్ బృందాలు ఏర్పాటు చేశారు.పరీక్ష ప్రారంభానికి అరగంట ముందుగానే కేంద్రంలోకి అనుమతిస్తారు. ఉష్ణోగ్రతలు పెరగడంతో తాగునీరు, ప్రత్యేక వైద్య సదుపాయం, రవాణా సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సారి ప్రత్యేకంగా ప్రతీ కేంద్రానికి సిట్టింగ్ స్క్వాడ్‌గా నియమిస్తున్నారు. పరీక్షలను పరిశీలించేందుకు రాష్ట్రస్థాయి

నుంచి జిల్లా పరిశీలకులుగా ఒకరు ఉంటారు. ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థానాన్ని దక్కించుకునేందుకు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రత్యేక తరగతుల నిర్వహణ, బోధనా విధానంలో మార్పులు తేవడంతో ఈసారి మెరుగైన ఫలితాలు వస్తాయని భావిస్తున్నారు.

మార్పు కోసం... మరో ఉదయం

# రామారెడ్డి రోడ్డు పనులకు మరమ్మత్తులకు మోక్షం ఎప్పుడు?

**కామారెడ్డి: మార్చి 14 మరో ఉదయం.**



కామారెడ్డి జిల్లా బిబిపేట మండలం రామారెడ్డి పల్లె రోడ్డు గత 15 సంవత్సరాల నుండి ఇప్పటివరకు ఎవరు కూడా పట్టించుకోని నాధుడు లేడు కాబట్టి ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం షబ్బీర్ అలీ, కామారెడ్డి ఎమ్మెల్యే రమణారెడ్డి లు మరమ్మతులకు నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయాలని బిబిపేట ఎంపీటీసీ కొరివి నీరజ నరసింహులు డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా కంకర తేదీ రోడ్డుపై నడిపేందుకు వాహనదారులకు, రక్షకులకు ఇబ్బందిగా మారిందని అన్నారు. మారుమూల గ్రామమైన రామారెడ్డి పల్లిని బీటీ రోడ్డు వేసి అందరికీ ఉపయోగకరంగా ఉండడానికి ప్రతి ఒక్కరికి సులభతరంగా ఉంటుందని ప్రతినిధులు పార్టీలకు అతీతంగా బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టే విధంగా ప్రతి ఒక్కరు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమస్యలను సత్వరం పరిష్కరించి గ్రామస్తులకు రోడ్డు అందుబాటులో ఉండే విధంగా తగిన చర్యలు చేపట్టాలని ఆమె ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో అక్రమ లే అవుట్ లు ఉండకూడదు

**కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి**

**కామారెడ్డి: మార్చి 14 మరో ఉదయం.**

కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి గారు మున్సిపల్ కమిషనర్ ఆర్, అండ్ బి పంచాయతీ రాజ్, ఎలక్ట్రిసిటీ, ఇరిగేషన్, మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో అక్రమ లే అవుట్ లు ఉండకూడదని, ఇప్పటి వరకు అనుమతి ఇచ్చిన లే అవుట్ లో ఏమైనా లోపాలు ఉంటే వెంటనే సవరించాలని సూచించారు. మిషన్ భగీరథ నీళ్ళు నియోజకవర్గంలో పట్టణంతో పాటు ప్రతి గ్రామంలో క్రమం తప్పకుండా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలనీ, వేసవి కాలంలో నీటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. విద్యుత్ అధికారులతో యాసంగి పంటకు కరెంటు ఇబ్బందులు ఉండొద్దనీ అన్నారు. మున్సిపల్ అధికారులు నూతనంగా నిర్మించే భవనాలకు నిబంధనలకు లోబడి ఉంటేనే నూతన అనుమతులు ఇవ్వాలని ఎలాంటి తప్పిదాలు జరిగినా అధికారులే భాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు.



# మునురుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మరో ఉదయం మార్చి 14**



మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు కోసం తీవ్రంగా కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగం కిరణ్ మాట్లాడుతూ మున్నూరు కాపులకు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎదగడానికి ఈ కార్పొరేషన్ ఎంతగానో తోడ్పడుతుందన్నారు. రానున్న రోజుల్లో మున్నూరు కాపులకు జనాభా తమాషా ప్రకారం రాజకీయంగా సమూచిత స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు..

# ధరణి గందరగోళం ఫైల్స్ కొలిక్కి వచ్చేనా

**సమాచార హక్కు రక్షణ చట్టం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ చెట్టబోయిన విద్యాసాగర్**

**మరో ఉదయం ప్రతినిధి వరంగల్**



ఆప్షన్లు ఇవ్వకుండానే కొత్త ఫార్మేట్లో పంపాలంటూ 80,000 ఫైల్స్ రిటర్న్ చేసిన అన్ని కలెక్టర్ ఆఫీసర్ నుండి ఆదేశాలు వెలువడాయి దీనిపై అధికారులు ఆయోమయం చెందుతున్నారు ఇప్పటి వరకు పూర్తి చేసిన ఫైల్స్ మళ్లీ కొత్త ఫార్మేట్లు లో మార్చిన సీసీఎల్ఏ కొత్త ఫార్మేట్ లో పంపాలంటే అధికారులు తలలు పట్టుకుంటున్నారు, ఫార్మేట్లను మార్చి కొత్త ఫార్మేట్ లో పంపించాలని అధికారులకు ఆదేశాలు దీంతో అధికారుల గందరగోళం చెందుతున్నారు ఆప్షన్ ఇవ్వకుండానే ఫార్మేట్లు మార్చడం పై కొంతమంది అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు పాత ఫైల్స్ ని అన్నిటిని టైప్ చేసి మాన్యువల్ రూపంలోనే అన్ని కలెక్టర్ ఆఫీస్ లకు ఆర్డిఓ ఆఫీస్ లకు ఫార్వర్డ్ చేస్తున్న సమయంలో సీసీఎల్ఏ కొత్త ఫార్మేట్ ద్వారా కొత్త తలనొప్పి మొదలైంది. ఆప్షన్ ఇవ్వకుండానే కొత్త ఫార్మాట్లు ఇవ్వడం ద్వారా ఆ ఫార్మేట్ లో మళ్ళీ ఫైల్స్ ని టైప్ చేయడం కష్టం అని అధికారులు భావిస్తున్నారు దీనిపై సీసీఎల్ఏ ఎటువంటి క్లారిటీ ఇవ్వకపోవడం ఇప్పటివరకు ఉన్న ఫైల్స్ పై ఎలాంటి స్పష్టత లేకపోవడం ద్వారా రైతులు కూడా ఆందోళన చెందుతున్నారు దీనిపై వెంటనే ప్రభుత్వం స్పందించి ధరణి లో తగు మాడ్యూల్స్ ఇచ్చి ఫైల్స్ని సత్వర పరిష్కారం చేయాలని అటు అధికారులు ఇటు రైతులు భావిస్తున్నారు.

# పాల్వంచ కేటీపీఎస్ అంబేద్కర్ కూడలిలో విద్యుత్ ఉద్యోగుల ధర్నా..

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ, మార్చ్ 14, మరో ఉదయం**

పెండింగ్లో ఉన్న %ణూ% ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ స్టేట్ ఎంప్లాయిస్ యూనియన్ 1535 ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగులు ధర్నా.




# జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయం ఆధ్వర్యంలో టెలి కాన్ఫరెన్స్.

**జిల్లా కలెక్టర్ జితీష్ వి పటేల్.**

**కామారెడ్డి: మార్చి 14 మరో ఉదయం.**

కామారెడ్డి జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయం ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సమక్షంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ 1వ తరగతి ప్రవేశాలకు సంబంధిచిన లక్కీ డ్రా నిర్వహించారు. ముగ్గురు బాలికలను పాల్త్య నందిని, కేతావత్ అశ్విని, . బాణావత్ సహస్ర, ఇద్దరు బాలురులను ఎంపిక చేపట్టారు. కారంతోడ్ వరుణ్, దేవసోత్ రుత్విక్ లను లక్కీ డ్రా ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఇంచార్జ్ గిరిజన అభివృద్ధి అధికారి జి. రజిత , అధికారులు, ఇద్దరు ప్రధానోపాధ్యాయులు సాయి రెడ్డి, లక్ష్మీనారాయణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి గౌడ కులస్తునికి గీత కార్మికుల లైసెన్స్ ఇవ్వాలని

**ఎక్సైజ్ సూపర్డెంట్ కు వినతి**

**కామారెడ్డి: మార్చి 14 మరో ఉదయం.**

అర్హులైన ప్రతి గీత కార్మికుడికి గీత కార్మిక లైసెన్స్ ఇవ్వాలని జై గౌడ ఉద్యమం ఆధ్వర్యంలో గురువారం కామారెడ్డి జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ రవీందర్ రాజుకు గురువారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి గౌడ్ మాట్లాడుతూ గీతా కార్మిక వృత్తిని నమ్ముకొని చాలా పేద కుటుంబాలు జీవనాధారాన్ని కొనసాగిస్తున్నాయన్నారు. చాలామంది గౌడ కులస్తులకు గీతా కార్మిక లైసెన్సులు లేవని కావున అర్హులైన వారిని గుర్తించి గీతా కార్మికుల లైసెన్సులు జారీ చేయాలని ఎక్సైజ్ సూపర్డెంట్ రవీందర్ రాజుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమం జిల్లా ప్రధాన కార్యదర్శి అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్ నాయకులు మొగుళ్ళ రామా గౌడ్, ఇందూరి సిద్ధ గౌడ్, సుక్క రవి గౌడ్ ,సుక్క నవీన్ గౌడ్, తాటిపాముల ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# హన్వాడ మండల్ పేపూరు గ్రామం నుండి కాంగ్రెసులో చేరికలు

**మరో ఉదయం 14 మార్చి 2024 మహబూబ్నగర్ ప్రతినిధి**

ఈ రోజు సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో హన్వాడ మండలం వేపూరు గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు హన్వాడ మండల అధ్యక్షుడు మహేందర్, వేపూర్ గ్రామ అధ్యక్షులు యాదయ్యరెడ్డి ఆధ్వర్యంలో, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి , మరియు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి , బిఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా యెన్నం శ్రీనివాస్ రెడ్డి , మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మీకు భరోసా ఇస్తుంది అని, మీకు రాబోయే రోజుల్లో మంచి అవకాశాలను పార్టీ కల్పిస్తుంది అని ఆయన చెప్పారు. పార్టీ ని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు , డిసిసి అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి , స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి, , కాంగ్రెస్ నాయకులు ఎన్ పి వెంకటేష్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, డిసిసి సోషల్ మీడియా ఇంచార్జ్ సిజె బెనహర్ తదితరులు పాల్గొన్నారు.




# పాలమూరు గడ్డ అరుణమ్మ అడ్డా

**మరో ఉదయం 14 మార్చ్ 2024 మహబూబ్నగర్ ప్రతినిధి**

మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థిగా భారత జనతా పార్టీ అభ్యర్థిగా డీకే అరుణకు ,టికెటు కన్ఫామ్ అయ్యింది. పాలమూరు బిజెపి ఆఫీసులో ప్రెస్ మీట్ పెట్టినారు. తనకు టికెట్ ఇచ్చినందుకు భారత ప్రధాని మోడీకి. అమిత్ షాకు. ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు. గత బి ఆర్ ఎస్ పార్టీ ఆరు లక్షల కోట్లు అప్పు చేసింది అని ఆమె అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడింది అన్నారు. కాంగ్రెసు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ లా పథకాలు ఏ ఒక్కటి సక్రమంగా అమలు కాలేదని ఆమె ఆరోపించారు. గ్యాస్ సిలిండర్ కావచ్చు, ఫ్రీ బస్సు ప్రయాణం కావచ్చు ,మహాలక్ష్మి పథకం కావచ్చు, కరెంటు ఉచితం కావచ్చు, నిరుద్యోగ వృత్తి కావచ్చు ,ఏ ఒక్కటి కూడా సక్రమంగా అమలు చేయలేదు అని అన్నారు. పాలమూరు ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేను ముందుంటానని ఆమె ఇచ్చినారు. పాలమూరు అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ప్రజలకు సేవ చేస్తానని ఆమె అన్నారు. పాలమూరు ప్రజలు బిజెపి అభ్యర్థిని ఢిల్లీకి గిఫ్టుగా పంపాలని ఆమె కోరినారు. మళ్లీ మోడీ ప్రధాని అవుతారని ఆమె చెప్పినారు.




# వ్యవసాయ డీలర్లకు వ్యవసాయ రంగంపై అవగాహన కల్పించాలి.

**జిల్లా కలెక్టర్ నితీష్ వి పటేల్.**

**కామారెడ్డి: మార్చి 14 మరో ఉదయం.**

ఎరువులు,విత్తనాలు,, పురుగుల మందులు విక్రయించే డీలర్లకు వ్యవసాయ రంగంపై అవగాహన కలిగి ఉండాలని అప్పుడే రైతులకు నాణ్యమైన మేలురకం వాటిని అందించవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆరుగాలం కష్టించి పనిచేసే రైతుల పట్ల నిజాయితిగా ఉండాలని, వారిని మోసం చేయవద్దని హితవు పలికారు. గురువారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరములో ఎల్లారెడ్డి, బిచ్కుంద, బాన్సువాడ డివిజన్లకు చెందిన విత్తన, పురుగులమందులు, ఎరువుల విక్రయించే ఇన్ ఫుట్ డీలర్లకు ఏర్పాటు చేసిన వ్యవసాయ విస్తరణ సేవ (%ణూజుూ×%) డిప్లొమా కోర్సు శిక్షణా తరగతులను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఒక్కో బ్యాచ్ లో 40 మంది డీలర్ల చొప్పునఉంటారని, వారికీ 48 వారాల పాటు రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు, పురుగుల మందులు విక్రయించుటపై డీలర్లకు శిక్షణా తరగతులు నిర్వహించనున్నామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల పంట పొలాలకనుగుణంగా ఎరువులు,విత్తనాలు,, పురుగుల మందులు అందించాలని, లాభాపేక్షతో అనవసరంగా సారవంతమైన భూములకు వాటిని అందించి పాడుచేయవద్దని కోరారు. ఆధారిత ప్రాంతమైన మన జిల్లాలో రైతులకు వ్యవసాయం లాభసాటి కల్పించుటకు గాను శాస్త్ర, సాంకేతిక పద్ధతులు, అవలంబించుట, మెళకువలు పాటించుటపై అవగాహన కలిగించాలని డీలర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మేనేజ్ సంస్థ ప్రతినిధి సుధారాణి, జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి, తరగతులు ఫెసిలిటేటర్లు నరసింహ చారి, రామచంద్ర రెడ్డి, వ్యవసాయాధికారులు, డీలర్లు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంలో నీటి సంరక్షణ పనులు చేపట్టాలి.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్.**

**కామారెడ్డి: మార్చ్ 14 మరో ఉదయం.**

ఉపాధి హామీ పథకంలో నీటి సంరక్షణ పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం ఉపాధి హామీ పథకంపై మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీలో భాగంగా నీటి నిల్వ కుంటలు,( రీఛార్జ్ ఫీట్లు)పర్కులేషన్ ట్యాంకులు, కంటూర్ కందకాలు కూలీలతో తవ్వించి భూగర్భ జలాల పెంపునకు దోహదపడాలని తెలిపారు. ఉపాధి హామీ పనులకు కూలీలు అధిక సంఖ్యలో హాజరయ్యే విధంగా మండల స్థాయి అధికారులు చూడాలని కోరారు. గ్రామాల్లో చేపట్టవలసిన పనులను గుర్తించి, జాబ్ కార్డ్ ఉన్న కూలీలకు పనులు కల్పించాలని చెప్పారు. చెరువులలో పూడిక మట్టి తొలగించే కార్యక్రమాన్ని చేపట్టాలని, పూడిక తీసిన మట్టిని రైతుల పంట పొలాలకు పంపించాలని సూచించారు. గ్రామాల్లో సాగునీటి కాలువలలో కూలీలతో పూడిక తీయించాలని తెలిపారు. కూలీలకు ఉపాధితో పాటు, రైతుల పంట పొలాలకు సాగునీరు సక్రమంగా అందే వీలు కలుగుతుందని చెప్పారు. మండలాల వారిగా ఉపాధి హామీలో జరుగుతున్న పనులు, వస్తున్న కూలీల సంఖ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిఆర్డిఓ చందర్ నాయక్, ఏపీవోలు, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.



# కురుమల కి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.

**-కురుమ యువ చైతన్య సమితి సంఘం నాయకులు శివప్రసాద్ కురుమ**

**కల్వకుర్తి మరో ఉదయం ప్రతినిధి 14 మార్చి 2024**



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కీలకంగా పనిచేసిన కురుమలపై మోసపూరిత కుట్ర జరుగుతుంది. గొల్ల లకు కురుమలకు కలిపి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం సరికాదు, 40 లక్షల జనాభా కలిగిన కురుమలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయకుండా గొల్ల లతో కలుపడం కురుమ లని మోసం చేసినట్టే అన్ని శివప్రసాద్ కురుమ అన్నారు. అతి తక్కువ జనాభా ఉన్న కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసినప్పుడు కురుమలకి గొల్లలకి వేరువేరు కార్పొరేషన్ చేస్తే తప్పు ఏముంది. ఈ విషయంలో కురుమల బిడ్డ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కురుమ గారు చొరవ తీసుకొని రెండు వేరు వేరు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. గొల్ల కురుమ కులాలకు కలిపి ఒకే కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# సినిమా వార్తలు

## ఇలాంటి సినిమా ఎప్పుడూ రాలే

### గామిపై విశ్వక్‌సేన్ వ్యాఖ్య

విశ్వక్ సేన్ హీరోగా తెరకెక్కిన చిత్రం 'గామి' ద్వారా విద్యాధర్ కాగిత దర్శకుడిగా పరిచయమయ్యారు. మార్చి 8న విడుదలైన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. తాజాగా తిరుపతి వెళ్లిన విశ్వక్ మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'చాలా రిస్క్ చేసి 'గామి' తీశాం. ఇది కమర్షియల్‌గా హిట్ అయినందుకు చాలా ఆనందంగా ఉంది. మేం ఆరేళ్లు కష్టపడి తీసిన సినిమా ఇది. మా సినిమా నలుగురు పెద్ద మనుషులు చూసి.. మాట్లాడితే బాగుంటుంది. ఇది మన తెలుగు సినిమా. ఇలాంటి చిత్రం ఇప్పటి వరకు రాలేదని గర్వంగా చెబుతాను. మరో 20 ఏళ్ల తర్వాత తెలుగులో ఇలాంటి సినిమా వచ్చిందని గర్వంగా చెప్పొచ్చు. నేను ఓవర్ కాన్ఫిడెన్స్‌తో చెబుతోన్న మాటలు కావు. సినిమా రిలీజైన నాలుగు రోజులకు చెబుతున్నానంటే నాకెంత నమ్మకముందో అర్థం చేసుకోవాలి. కొందరు కావాలనే నెగెటివ్ రివ్యూ ఇస్తున్నారు. ఇదంతా ఎవరు చేస్తున్నారో తెలియదు. వారి గురించి పట్టించుకునేంత సమయం నాకు లేదు' అన్నారు. ఈ చిత్రాన్ని ఆదరించిన ప్రేక్షకులకు విశ్వక్ ధన్యవాదాలు చెప్పారు. ప్రస్తుతం విశ్వక్ సేన్ 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' లో నటిస్తున్నారు. కృష్ణచైతన్య దర్శకత్వంలో ఇది రానుంది. గోదావరి బ్యాక్‌డ్రాప్‌లో యాక్షన్, వినోదం నిండిన కథతో ఈ చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నారు. ఇందులో ఆయన పూర్తి మాస్ గెటప్‌లో కనిపించనున్నారు. నేహాశెట్టి హీరోయిన్‌గా అలరించనున్నారు. ఇప్పటికే పాటలకు మంచి ప్రేక్షకాదరణ వచ్చింది. త్వరలోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

## జనసేనాని పవన్ కళ్యాణ్‌కు ఎఎం రత్నం శుభాకాంక్షలు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కెరీర్‌లో సంచలన విజయాన్ని నమోదు చేసిన 'ఖుషి' చిత్రాన్ని నిర్మించిన నిర్మాత ఏఎమ్ రత్నం.. తాజాగా సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ చేశారు. ప్రజా సేవయే ధ్యేయంగా సిద్ధాంత పరమైన ఆశయాలతో, ధృఢసంకల్పంతో నిర్మించిన జనసేన పార్టీ దశాబ్ద కాలం పూర్తి చేసుకొని, పదకొండవ సంవత్సరంలోకి ప్రవేశించిన తరునాణ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌గారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు అంటూ ఆయన చేసిన పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. ప్రజా సేవయే ధ్యేయంగా సిద్ధాంతపరమైన ఆశయాలతో, ధృఢసంకల్పంతో నిర్మించిన జనసేన పార్టీ దశాబ్ద కాలం పూర్తి చేసుకుని, పదకొండవ సంవత్సరంలోకి ప్రవేశించిన సందర్భంగా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు. ప్రజా సేవ మార్గంలో ఆయన ప్రయాణం దిగ్విజయంగా ముందుకు సాగాలని, ప్రజలకు మేలు జరగాలని, ఆయన కోరిక నెరవేరాలని భగవంతుడిని కోరుకుంటున్నాను. ఈ సందర్భంగా జనసైనికులకు, వీర మహిళలకు శుభాకాంక్షలు..' అని ఏఎం రత్నం తన ట్వీట్‌లో పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్‌తో కలిసి ఉన్న ఓ పిక్‌ని కూడా పోస్ట్ చేశారు. ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా ఏఎం రత్నం 'హరిహర వీరమల్లు' అనే చిత్రం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ దర్శకుడు. ఈ సినిమా దాదాపు 60 శాతం షూటింగ్ పూర్తయినట్లుగా తెలుస్తోంది. పవన్ కళ్యాణ్ పొలిటికల్‌గా బిజీగా ఉండటంతో.. ఈ సినిమా షూటింగ్‌కు బ్రేక్ పడింది.





## సినిమాల ఎంపికలో రాజమౌళి సలహా పాటిస్తా

### బాలీవుడ్ టి అలియా భట్ వెల్లడి

సినిమాల ఎంపిక విషయంలో తనకు రాజమౌళి సలహా ఇచ్చారని నటి అలియా భట్ తెలిపారు. ఆయన దర్శకత్వంలో 'ఆర్ఆర్ఆర్'లో నటించిన మెప్పించారు అలియా. తాజాగా ఓ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ దర్శకధీరుడు ఇచ్చిన సలహాను పంచుకున్నారు. 'చిత్రాలను ఎంపిక చేసుకొనే విషయంలో నేను మొదటి నుంచి ఒత్తిడికి లోనవుతుంటాను. అదే విషయం రాజమౌళికి చెప్పాను. 'ఏది ఎంచుకున్నా ప్రేమతో చేయండి. అప్పుడు సినిమా ఫలితం ఎలా ఉన్నా ప్రేక్షకులు మీ నటనను ప్రశంసిస్తారు. మీకు కనెక్ట్ అవుతారు. ఈ ప్రపంచంలో ప్రేమతో చేసే పనికి మించిన గొప్పది ఏదీ లేదు' అని ఆయన చెప్పారు. అప్పటి నుంచి అదే పాటిస్తున్నా. ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలో నా వద్దకు వచ్చిన ప్రతి కథకు ఓకే చెప్పేదాన్ని. నిజం చెప్పాలంటే నాకు సహనం తక్కువ. ఇప్పుడు ఆ పద్ధతి మారింది. ప్రేక్షకులకు వినోదాన్ని పంచేందుకు ఎంతకష్టమైన పాత్రనైనా అంగీకరించాలని నిర్ణయించు కున్నా' అని అలియా తెలిపారు. ప్రస్తుతం అలియా ప్రధాన పాత్రలో 'జిగ్రా' రూపొందుతోంది.వాసన్ బాలా ఈ చిత్రాన్ని తెరకెక్కి స్తున్నారు. తన ప్రొడక్షన్స్‌పై కరణ్ జోహార్‌తో కలిసి నిర్మిస్తున్న చిత్రమిది. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. సెప్టెంబర్ 27న విడుదల కానుంది. సామాజిక మాధ్యమాల వేదికగా సెట్స్ నుంచి కొన్ని ఫొటోలను అలియా

## శేఖర్ కమ్ములతో నాగ్, ధనుష్ సినిమా

కుబేర' కోసం దర్శకుడు శేఖర్ కమ్ములతో చేతులు కలిపారు కథానాయకులు ధనుష్, నాగార్జున. ఈ ముగ్గురి కలయికలో రూపొందుతోన్న ఈ చిత్రాన్ని సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్‌మోహన్ రావు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రష్మిక కథానాయిక. ఈ సినిమా కొత్త షెడ్యూల్ బ్యాంకాక్‌లో ప్రారంభమైనట్లు చిత్ర బృందం బుధవారం ప్రకటించింది. నాగార్జునతో పాటు మరికొందరు కీలక నటులు ఈ చిత్రీకరణలో పాల్గొంటున్నారు. ఈ షెడ్యూల్‌లో భాగంగా యాక్షన్‌తో పాటు కొన్ని కీలక సన్నివేశాలు తెరకెక్కించనున్నారు. మాఫియా నేపథ్యమున్న ఓ ఆసక్తికర కథాంశంతో ఈ సినిమా తెరకెక్కుతున్నట్లు ప్రచారం వినిపిస్తోంది. ఈ చిత్రానికి సంగీతం: దేవిశ్రీ ప్రసాద్, ఛాయాగ్రహణం: నికేత్ బొమ్మి.



## మమితా బైజు నటన అద్భుతం

### ప్రమలు హీరోయిన్‌కు రాజమౌళి కితాబు




'గిరిజ (గీతాంజలి ఫేమ్), సాయి పల్లవి (ఫిదా ఫేమ్) ఎలా అయితే మ్యాజిక్ క్రియేట్ చేశారో మమితా బైజు అలా చేసింది. ఎంతో చలాకీగా నటించింది'.. 'ప్రేమలు' సక్సెస్ మీట్‌లో యంగ్ హీరోయిన్‌కు డైరెక్టర్ రాజమౌళి ఇచ్చిన ప్రశంస ఇది. అగ్ర దర్శకుడు ఇలా అభిప్రాయం వ్యక్తం చేయడంతో ఇప్పుడు అందరి దృష్టి ఆమెపై పడింది. మలయాళంలో విజయవంతమైన 'ప్రేమలు' సినిమాని అదే పేరుతో రాజమౌళి తనయుడు కార్తికేయ తెలుగులో విడుదల చేశారు. కంటెంట్ బాగుంటే ఏ భాషలో తెరకెక్కిన చిత్రాన్నైనా తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారనేది ఈ సినిమాతో మరోసారి రుజువైంది. నటీనటులు, దర్శకుడు.. అందరూ ఇక్కడి వారికి కొత్తే. కానీ, వారి ప్రతిభ కట్టిపడేసింది. ముఖ్యంగా మమిత అందం, అభినయం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాఫ్ట్‌వేర్ ఎంఎ÷-లాయ్ రీనూ పాత్రలో ఒదిగిపోయి ఎంతోమందికి అభిమాన నటిగా మారింది. దీంతో, సామాజిక మాధ్యమం ఎక్స్ (ఇంతకుముందు ట్విటర్)లో.. ఆమె గతంలో ఇచ్చిన ఇంటర్వ్యూ క్లిప్పింగ్స్, 'ప్రేమలు'లోని పాటలు, ఆమె ఫొటోలు వైరల్ అయ్యాయి. 'న్యూ క్రష్', 'క్యూట్' అంటూ కామెంట్లు వెల్లువెత్తాయి. నేరుగా తెలుగులో నటించకపోయినా డబ్బింగ్ చిత్రంతో ఇంతటి క్రేజ్ సొంతం చేసుకోవడం విశేషం. ఈ అందాల భామకు కోలీవుడ్‌లో వరుస అవకాశాలు వస్తున్నాయి. జీవీ ప్రకాశ్ కుమార్ సరసన ఆమె నటించిన 'రెబల్' మార్చి 22న విడుదల కానుంది. విష్ణు విశాల్ హీరోగా తెరకెక్కనున్న ఓ చిత్రంలో మమిత హీరోయిన్‌గా ఫిక్స్ అయిందని సమాచారం. ఈ బ్యూటీకి 'ప్రేమలు' 16వ సినిమా. మిగిలిన చిత్రాలన్నింటిలో సపోర్టింగ్ క్యారెక్టర్లు ప్లే చేసింది. ఈ ముద్దుగుమ్మ నటించిన తొలి చిత్రం 'సర్వోపరి పలక్కరన్' (2017). ఆమె నటించిన 'హనీ బీ 2: సెలబ్రేషన్స్' అదే ఏడాది విడుదలైంది. 'డాకినీ', 'స్కూల్ డైరీ', 'వికృతి', 'కిలోమీటర్స్ అండ్ కిలోమీటర్స్', 'ఆపరేషన్ జావా' వంటి విభిన్నతరహా కథల్లో భాగమైంది. 'ఖోఖో' (2021) సినిమాలో ఖోఖో గేమ్ టీమ్ కెప్టెన్‌గా వైవిధ్యం ప్రదర్శించి, ఉత్తమ సహాయ నటిగా 'కేరళ ఫిల్మ్ క్రిటిక్స్ అవార్డు' అందుకుంది. గతేడాది 'ప్రణయ విలాసం', 'రామచంద్ర బాక్ అండ్ కో' సినిమాలతో మలయాళ ప్రేక్షకుల్ని అలరించింది. తెలుగు సినిమాలంటే ఇష్టమని, తాను చూసిన తొలి తెలుగు చిత్రం 'మగధీర' అని మమిత ఓ సందర్భంలో తెలిపింది. ఆ చిత్రాన్ని, 'ఈగ'ను ఎన్నోసార్లు చూశానని చెప్పింది. అల్లు అర్జున్ అభిమానినని, ఆయనతో కలిసి నటించే ఛాన్స్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని తన మనసులో మాట బయటపెట్టింది. కేరళలోని కొట్టాయంలో జన్మించిన మమిత ప్రస్తుతం.. సైకాలజీలో గ్రాడ్యుయేషన్ చేస్తోంది. పాఠశాల రోజుల్లో సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా ఉండేది. కూచిపూడి నృత్యంలో శిక్షణ తీసుకుంది. అలా ఓసారి స్కూల్‌లో ఇచ్చిన ప్రదర్శనకు సంబంధించిన ఫొటో ఆమెకు 'సర్వోపరి..'లో అవకాశం తెచ్చిపెట్టింది. అలా నటనపై ఆసక్తి లేకుండానే తెరంగేట్రం చేసింది. అప్పుడు తొమ్మిదో తరగతి చదువుతుంది. ఆమె తండ్రి బైజు.. వైద్యుడు. తనలాగే కుమార్తెనూ డాక్టర్‌ని చేయాలనుకున్నారాయన. కానీ, మమితకు అది ఇష్టం లేదట. సినీ రంగంలోనే రాణిస్తానంటోంది.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR,Printed at M/S Kakatiya Printers,H.No.24-91/72,73,74 IDA,Uppal,Uppal Mandal,Medchal-Malkajgiri District, Telangana, Published at, H.No. 1-5-631/276,Ambedkar Colony, Old Alwal Village, Alwal Mandal, Medchal-Malkajgiri District,Telangana., Cell : 91548 42842, Editor: GILAKARA SRIDHAR RNI No. TELTEL/2016/71618., Email : maroudayam20@gmail.com